# రాక్షస సంవత్సరం దీపావళి కథల పోటీలో ప్రత్యేక బహుమతి పొందినది

ఆ బంగళా చిన్నదే అయినా, అన్ని సౌకర్యాలతో, సకల సౌందర్యాలతో చూడ ముచ్చటగా ఉంటుంది. ఆ బంగళా ఊరికి ఏభై గజాల దూరంలోనూ, సముద్రానికి పక్కగానూ ఉంది. ఇంటి చుట్టూ రంగు రంగుల చీరల్లో కన్నెపిల్లల కిలకిలల్లా మల్లె, మందార, గులాబీ, బంతి, చేమంతి . . . రకరకాల పూలచెట్లు. ఆ ఇంటికి రక్షక భటుల్లా ద్వారం ఇరువైపుల కొబ్బరి చెట్లు. వెన్నెల్లో నైతే ఆ ఇల్లు ఇంద్ర భవనంలా మెరిసిపోతుంది. ఆ భవనానికి వీక్షక రాణిలా, దిగొచ్చిన దేవతలా ఉంటుంది ఆ ఇంట్లో రాధమ్మ.

ప్రతి సాయంత్రం ఆ ఇంటి డాబా మీదున్న పిట్ట గోడ మీద కూర్చోవడమంటే రాధమ్మకు ఎంతో ఇష్టం. వెన్నెల రాత్రులయితే గంటల తరబడి అలా కూర్చుండిపోతుంది తను. అలా కూర్చొని నింగీ, సముద్రం కలిసిపోయిన రేఖనీ, వెనక్కీ ముందుకీ, నెమ్మదిగా గుబగబా ఎత్తుగా, ఉవ్వెత్తుగా, ఫోర్సుగా, పెంకిగా అల్లరి చేసే కెరటాల్నీ, తీరం దాచుకున్న బంగారపు పొప్పిడిలా తెల్లని మెత్తని ఇసుక తిన్నెనీ, ఇసుక తిన్నె పక్కగా కదల్లేక పడి ఉన్న కొండచిలువ లాంటి రోడ్డునీ, రోడ్డుపై మంద కొడిగా ప్రవహించే జీవవాహిన్నీ, సముద్రంలో చంద్రోదయాన్నీ, వెండి మబ్బుల తోరణాలనీ, చుక్కల బుట్టలనీ, వినీలాకాశ పందిరినీ, వెన్నెల జల్లులనీ, వెన్నెల్లో తడిసి మిల మిల మెరిసే కొబ్బరి ఆకుల్నీ చూస్తూ అలా ఉండిపోవడమంటే ఎంతో ఇష్టం రాధమ్మకు. ఒక అందమైన చిత్రాన్ని దేవుడు తన కోసమే గీసి పటంగా తన ముందు అమర్చినట్లుగా అనిపిస్తుంది రాధమ్మకు.

అయితే ఆ బంగారు ఇసుక తిన్నె మీదకి ఎవరో దివ్యుడు ప్రత్యక్షం అయిన క్షణంలో ఆ చిత్రపటానికి ప్రాణం వచ్చినట్టు, తెలుపు, నలుపు చిత్రానికి పంచ రంగులు పులిమినట్టు అనిపించింది రాధమ్మకు. ఆ దివ్యుడి రాకతో ఆ ప్రకృతి సౌందర్యానికి అందం, తన అందానికో అర్థం చేకూరినట్టుగా మురిసిపోయింది. అందుచేతనే తన ప్రతి సాయంత్రం ఆ దివ్యుని రాకకోసం ఎదురు చూస్తుంది.

చంద్రుడు నెలకి అంతో, కొంతో పదిహేను రోజులే ఉదయిస్తాడు. రవి మాత్రం రోజూ ఉదయించి బంగారు వర్ణంలా ప్రకాశిస్తాడు. ఆ దివ్యుడి పేరే రవి. రవి రాధమ్మ దివ్యుడు. ప్రపంచ సౌందర్యంలో తన సౌందర్యంకూడా ఒక భాగంగా భావించింది రాధమ్మ. ఆ సౌందర్యాన్ని పావనం చేయడానికే, పునీతం చేయడానికే రవి ఉదయించినట్టుగా భావించింది. భావించి రోజులానే రవి రాక కోసం ఎదురు చూస్తుంది.

ఆ సజీవ చిత్రపటంలో రవి రాక కోసం ఎదురుచూసే రాధమ్మకు రాజయ్య ఒకోసారి కనిపిస్తాడు. రాజయ్య కనిపించగానే రాధమ్మకు వాంతి వచ్చినట్టుగా ఉంటుంది. తన చిత్రపటం మీద ఎవరో బురద జల్లినట్టుగా బాధపడిపోతుంది. పూవు మీద తుమ్మెద బదులుగా పేడపురుగు వాలినట్టు అసహ్యించుకుంటుంది.

## 2

రాజయ్య రవిలా ఉండడు. చంద్రుడులా ఉండడు. సాధారణ మనిషిలాకూడా ఉండడు. ప్రపంచంలో వికృతాన్నంతా ముద్ద చేసి సృష్టించినట్టుగా ఉంటాడు. అతని ముఖంలో ఒక కన్ను మాత్రమే కనిపిస్తుంది. అతని ముఖమంతా ఒక ముక్కే పూర్తిగా ఆక్రమించేసుకున్నట్టు ఉంటుంది. ఆ ముక్కుకి పై పెదవిని సరంతో కట్టేసినట్టు తొర్రే. ముఖం నిండా మచ్చలు. ఒక కాలు పూర్తిగా బలం లేక పుల్లలా వేలాడుతుంది. ఆ మనిషిని అంతకన్నా వికృతంగా మరి చేయలేమన్నట్టు అంతటితో వదిలేశాడా దేవుడు! లేదు, లేదు మరొకటి మరిచిపోయానన్నట్టు మూగవాణ్ణికూడా చేసి మరి వదిలి పెట్టేశాడా దేవుడు.

రాజయ్యకు ఏమీ లేవు, ఒక చిన్న గుడిసె తప్ప. రాజయ్యకు ఎవరూ లేరు ఓ తల్లి తప్ప. తల్లి పేరు మంగమ్మ. మంగమ్మ నాలుగైదు పెద్దింటి ఇళ్ళలో ఊడిగం చేస్తుంది. రాధమ్మ ఇంట్లో కూడా అంట్లు తోమడానికి వెళుతుంది మంగమ్మ.

తొలిసారి రాజయ్యను చూడగానే తుళ్ళిపడింది రాధమ్మ. రాజయ్య ఇంట్లోకి రాగానే వింత జంతువు వచ్చినట్టుగా భయపడి పోయింది. 'ఆడు ఒవుడో కాదమ్మా. నా బొట్టడు పేద్రాజయ్య' అని పరిచయం చేసింది మంగమ్మ. తన ఒంటిమీద పడిన గొంగళి పురుగుని విదిలించుకుని, ఆ ప్రాకుతున్న పురుగు వైపు చూసినట్టుగా రాజయ్యను అసహ్యంగా, భయంగా చూసింది. కడుపులో ఏదో అదోలా అయిపోతాంది తనకి. 'మంగమ్మా, మీ బొట్టడప్పుడే అప్పుడప్పు గాని, తక్షణం బయటికి పొమ్మను' అనడం సభ్యత కాదు. మంగమ్మ బాధపడుతుంది. అందుచేత 'మంగమ్మా మీ అబ్బాయి ఎందుకొచ్చాడో. వెళ్ళు . . . వెళ్ళిపో. అంట్లు తరవాత చూసుకో వచ్చులే' అని మంగమ్మను పంపించేస్తే గాని రాజయ్యకదల్లేదు. రాజయ్య కదిలితే గాని రాధమ్మ మనసు కుదుట పడలేదు.

ఆ తరవాత 'పాపం' అని రాజయ్య మీద బిందెడు జాలి గుమ్మరించేసింది. ఈ లోకంలో పుణ్యంతోబాటు పాపం కూడా వర్ధిల్లుతున్నట్టు, ఈ లోకంలో హంసలు పరుచుకోవడమే గాక చిట్టు చీటిమీదా ఉన్నట్టు *అందాలతోబాటు* వికృతాలు కూడా ఉన్నాయని మొదటిసారిగా తెలుసుకుంది. అందాల్ని సృష్టించే భగవంతుడే వికృతాలని ఎందుకు సృష్టిస్తాడో అర్థంకాని ప్రశ్న అయింది రాధమ్మకు.

మంగమ్మను మరుసటి రోజు రాజయ్య వికృత అవతారపు వివరాలు కుతూహలంతో అడిగి తెలుసుకుని 'పాపం' అని బాధ పడింది. రాజయ్య పుట్టడమే తొర్రితో పుట్టాడట. మూడో ఏడు వచ్చినా, మాటలు రాలేదట. ఆ మూడో ఏటనే పోలియో వచ్చి కాలుని తినేసిందట. ఆ మూడో ఏటనే పోలేరమ్మ వచ్చి ముఖమంతా మచ్చలు చేసింది చాలక, ఒక కన్నుకూడా తీసుకు పోయిందట. పాపం! రోజూ ఏం చేస్తాడన్న ప్రశ్నకి ఏమీ చేయడని, అలా కాకిలాగ సముద్రం కాడకీ కొండల్లోకీ తిరుగుతాడనీ, వేళకి భోజనానికికూడా రాడనీ, ఏదో అలా కాగితాల మీద పిచ్చి గీతలు గీకుతాడనీ మంగమ్మ జవాబు చెప్పింది. పిచ్చి గీతలు గీయడమేమిటి? 'బొమ్మలా' అనడిగింది 'ఆఁ బొమ్మలే గావాల' అని కూడా పెట్టని ఆ పిచ్చి గీతల్ని కొట్టి పారేసింది మంగమ్మ. రాజయ్య కథ విన్నప్పుడు మొత్తం మీద పది సార్లయినా 'పాపం, పాపం' అనుకుంటుంది రాధమ్మ.

అయితే 'పాపం, రాజయ్య' తనను వెంటాడుతున్నట్టు కనిపించడంతో జాలి బదులు చిరాకు, జుగుప్స కలుగుతాంది. కోపంకూడా వస్తుంది. మంగమ్మను పని మానిపించేస్తే రాజయ్య రాడను కుంది. పని మానిపించేసింది. మంగమ్మ పని మానేసినాటికీ రాజయ్య తనకు కనిపించక తప్పడం లేదు. తన వైపలా ఎందుకు చూస్తాడో, అర్థం కాదు.

రాజయ్య గాలి సోకితే చాలు రాధమ్మ ఇంట్లో కిటికీలు, తలుపులు మూసుకు పోతున్నాయి. కానీ సాయంత్రం తన రమణీయమైన ప్రకృతి చిత్రపటాన్ని తిలకించడానికి రాధమ్మ డాబా మీదికి వచ్చినప్పుడు మాత్రం రాజయ్య ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక చోట కనిపించక తప్పడం లేదు. ఒక్కొక్కసారి రాజయ్య తన ఒంటి కంటి చూపుతో 'విన్ను చూసే హక్కు ఆ రవికేగాని నాకు లేదా? ఎందుకు లేదు?' అని నిలదీసి అడుగుతున్నట్టనిపిస్తుంది. తన చిత్రపటానికి తలుపులు, కిటికీలు లేవు గాబట్టి రాజయ్య రూపుని అందులోంచి తుడిచేయలేకపోతాంది. అందుచేత రాజయ్యను ఆ దివ్యసౌందర్య శోభకు ఒక దిష్టిబొమ్మ కింద సరిపెట్టుకుంది.

రవి తన దగ్గరికి రావడం, పోవడం రాజయ్య గమనిస్తున్నాడని రాధమ్మకు అనుమానం తగలక పోలేదు. తన మీద ద్వేషంతో వీడు రవి గురించి రాయుడికి చెప్పేస్తాడేమో? అనే భయం ఉంది. అయితే, భయం కలిగిన మరుక్షణమే 'చెపితే చెప్పనియ్' అని తెగింపుతోకూడిన ధైర్యంకూడా ఏర్పడింది.

తను రవితో రెక్కల గుర్రం మీద వెండి మబ్బుల్లోకి, చుక్కల్లోకి, స్వర్గంలోకి పోయే సుదినం, సుందర దినం ఎప్పుడు? ఎప్పుడు? ఎప్పుడో గాని, ఏ నాడో గాని అప్పుడు, ఆ నాడు రాయుడి రాకాసి పీడ, రాజయ్య వికృతపు నీడ తొలగిపోతుంది కదా అనే ఆలోచన రాధమ్మ గుండెను తేలికపరిచి, అత్యంత ఆనందం కలిగించింది.

## 3

రాయుడు పూర్తి పేరు సుబ్బారాయుడు. కాని, అందరూ ఆయన్ని రాయుడనే పిలుస్తారు. రాయుడు పెద్ద బట్టల వ్యాపారి. ఆ పట్నంలో చాలా

# చిత్రం



-ళ్ళు, భూములుకూడా అతని స్వంతం. అందుచేత లక్షాధికారని వేరే చెప్పక్క ర్లేదు. అంతేగాక, రాయుడికి కోతి లాంటి భార్యా, నలుగురు కోతి పిల్లలూ, నాలుగు పదుల వయసూ, వయసున్న పిల్లల మీద మనసూ ఉన్నాయి.

రాయుడు కక్రి కోతిని చేసుకున్నది డబ్బు కోసమే గాని, మజాలు చేయడానికి కాదు. డబ్బుతో చిల్లర మల్లరగా గీతా రాణి దగ్గరకో, హేమా దగ్గరకో, రీటా దగ్గరకో, నజీమా దగ్గరకో వెళ్ళేవాడు. లేకుంటే బువ్వమ్మ కంపెనీ నుంచో, శ్రీరాజా హోటల్‌నుంచో, బ్రోకర్ ఖాదర్‌కో కబురు పెట్టి పడతులను రప్పించి పక్కలో పరుచుకునే వాడు. అయితే, ఈ ఎంగిళ్ళలో ఏదో లోపం కనిపించింది. ఈ పద్ధతి బాగా లేదను కున్నాడు. పర్మనెంటుగా ఒక అందాల అపరంజి బొమ్మను పట్టుకుని పంజరంలో పెట్టి సరదాలు తీర్చుకోవడం చాలా బెస్ట్ అనిపించింది. అవును అదే, మంచిది. ఆ బొమ్మమీద మోజు పోతే మూల పారేసి మరో పుత్తడి బొమ్మను పంజరంలో పెట్టి అనుభవించచ్చు. ఆ విధంగా నిర్ణయాని కొచ్చి అపరంజి బొమ్మ కోసం అన్వేషణలో ఉండగా—

ఒక రోజు రాయుడు బిట్టలు కొట్టి మీదుండగా ఒక ఇరవయ్యేళ్ళ యువతి పిటపిట లాడుతూ వచ్చింది. గులాబీ రంగు ఒళ్ళు, ఇంతింత కళ్ళు. చక్కని శరీర సౌష్టవం. ఎవరో ఆ దేవత గాని, తన షాపు పావనమై పోయింది గదా! ఒరే,అప్పిగా అమ్మగారొచ్చారు. ఏ చీరలు కావాలో చూపించు' అన్నాడు. అయితే, ఆ యువతి చీరల కోసం రాలేదంది. తన కోసమే వచ్చానంది. తన కోసమా? తన కంత భాగ్యమా! ఆ యువతి రాయుడి చేతి కో కాగితం ఇచ్చింది. అది చదివాక అతనికి అర్థమై పోయింది. తన బాల్య

-డి. హరనాథ్ రెడ్డి

స్నేహితుడు రామం కూతురు. రామం చనిపోవడంతో దిక్కుమాలినది అయి పోయింది. రామం చావక ముందు తన దగ్గరికివెళ్ళమని ఈ కాగితం రాసి కూతురు కిచ్చాడు. రామం పోయినప్పుడు రాయుడికి టెలిగ్రామ్ వచ్చింది. బీదముండాకొడుకుని చూడ్డాని కెవడు వెళతాడు. ఆఫ్‌కోర్స్, చిన్నతనంలో ప్రాణస్నేహితులమే కావచ్చుగాక! కాని, వాడికి ఇంత అందాల కూతురు ఉందని తెలిస్తే తప్పక వెళ్ళి ఉండేవాడే. ఇప్పుడైన ఏం మించి


రాధమ్మ ఆ సాయంత్రం ప్రతి సాయంత్రంలానే డాబాపై పిట్ట గోడ మీద నుంచి తనకు దేవుడు గీసిన సమ్మోహన ప్రకృతి చిత్రాన్ని, అందులో అందాల్ని ఆస్వాదిస్తుండగా, తిలకిస్తుండగా, ఆ చిత్రం మీద ఒక్కసారిగా పన్నీరు జల్లినట్టు, పూల వాన కురిసినట్టు ఆనంద పడిపోయింది, ఇసుకతిన్నె మీద పోజుగా నించొని తన వైపే చూస్తున్న ఓ లేత కుర్రవాణ్ణి చూడగానే.


మంచు గాలికి మల్లెపూవు వణికినట్టు సిగ్గు పడిపోయింది రాధమ్మ. తను సిగ్గు పడ్డం తనకే కొత్తగా ఉంది. ఆ కుర్రవాడి కొంటె చూపుల తూపులు తట్టుకోలేక గోడ దిగిపోయింది. అలా అని వెళ్ళిపోలేక అతగాణ్ణి దొంగ చూపులతో చూసింది—ఆ మనోహర రూపం తిలకించింది. ఆ కుర్రవాడు మామూలు మనిషిలా తనకు కనిపించలేదు. అతని వెనక సముద్రం ఉండడం వల్ల పాల కడలిలో శ్రీవిష్ణువులా తోచాడు. నీలాకాశంలోంచి తెల్ల మబ్బుల మీదుగా తనను మత్తెక్కించడానికి దిగిన నవ మన్మథుడుగా అనిపించాడు. రాధమ్మ గుండె కొట్టుకుంటూంది. తను అతన్ని దొంగ తనంగా చూస్తున్నట్టు కనిపెట్టేసావ్లే' అన్నట్టుగా ఉన్న ఆ కొంటె పిల్లవాడి చల్లని నవ్వుల టక్కరి చూపులను తట్టుకోలేకపోయింది.

ఇంతలో కొంపలు మునిగినట్టు చీకటి రాకాసి నేలపై వాలింది. అయ్యో! వెలుగు లేదేం. అయ్యయ్యో! వెన్నెలయినా రాదేం. ఆ పాలరాతి విగ్రహాన్ని మరిక చూడలేనా. కమ్మని కలను మరిచి పోయినట్టు మరిచి పోవలసిందేనా. ఎందుకో ఆ సుందర విగ్రహాన్ని తను చూడకుండా బతకలేనేమో అనిపించింది. అలా అనిపించినందుకు సిగ్గు పడింది. ఆశ్చర్యపడింది. రేపు సాయంత్రంకూడా ఆ దివ్య మోహనుడు సాక్షాత్కరిస్తే బాగుండుననుకుంది. ఎందుకో ఆ దివ్యుడు రేపు తప్పక వస్తాడొస్తాడనుకుంది. రావాలని దేవుని ప్రార్థించింది. మళ్ళీ సాయంత్రం ఎప్పుడౌతుందా అని ఎదురు చూస్తూంది. ఆ రాత్రిని, రాత్రి వచ్చిన రాకాసి రాయుణ్ణి, దయ్యం లాంటి పగల్ని దుర్భలంగా, బలాత్కారంగా భరించింది. ఆ భరించడానికి యుగం పట్టింది. సాయంత్రం అవక ముందే డాబా ఎక్కేసింది. పిట్ట గోడపై కూర్చుంది. కూర్చొని ఆ దివ్యుని రాక కోసం ఎదురుచూస్తూ క్షణాలను దుర్లభంగా దొర్లిస్తూంది.

అదిగో, అదిగదిగో వచ్చాడు దివ్యుడు. నిజంగానే సాయంత్ర మవగానే వచ్చాడా దివ్యమోహనుడు. పౌర్ణమనాడు ఖచ్చితంగా వచ్చే నిండు చంద్రుడిలా ఆ దివ్యుడు నిన్నటి దగ్గరే నించున్నాడు. నిన్నటిలానే నించున్నాడు. నిషాగా చూస్తున్నాడు. ఈ సారి దొంగలా కాకుండా ధైర్యంగా చూడగలుగుతూంది తను. కాని, సిగ్గుతో, అర్ధనిమీలిత నేత్రాలతో, మూర్తీభవించిన స్త్రీత్వంతో, ఆశతో, ఆత్రతతో, కమ్మని హాయితో, మరేదో మధురానుభూతితో. నిమిషాలు క్షణాలుగా దొర్లుతున్నాయి. అంతలో దివ్యుడు కదిలాడు. రాధమ్మకు చీకటయింది. కాని, ఇంకా లోకానికి చీకటి కాలేదు. తను వెళ్ళిపోతుంటే, తన పేగు ల్నెవరో లాగేస్తున్నట్టు, ఆ సుందర దృశ్యానికి అర్థమే లేనట్టు, తన బ్రతుకికెందుకన్నట్టు గిజగిజలాడింది. ఆ గాఢాంధకారం భరించలేకపోయింది.

అయితే, అంతలో అంధకారంలో ఒక మెరుపు మెరిసింది. ఆ దివ్యుడు ఎటో వెళ్ళిపోవడం లేదు. తన వైపే వస్తున్నాడు. తన దగ్గరకే వస్తున్నట్టున్నాడు. రాధమ్మ గుండెలు దడదడ కొట్టుకున్నాయి. గుండెలు గంటలుగా మ్రోగాయి. గుండెలుగజ్జెలుగా గెంతాయి. ఆ కొంటెవాడు తనింటికి రావడమంటే ఎంత ధైర్యం. ఎంత చొరవ. 'నీ విశాల నయనాలు పిలిచాయి. నీ నీలి శిరోజాలు ఆహ్వానించాయి. అందుకే వస్తున్నాను' అన్నంత నిర్భయంగా వస్తున్నాడు. వస్తున్నాడేమిటి? వచ్చాడు. అయ్యబాబోయ్, వచ్చేశాడు. తను మెట్లు గబగబ దిగబోయింది. దిగబోయి పడిపోబోయింది, నిలదొక్కుకుంది. దివ్యుణ్ణి మరీ దగ్గరగా చూసింది. అతన్ని ఇంతకు ముందెప్పుడో, ఎక్కడో చూసినట్టనిపించింది. ఆ పాతికేళ్ళ పసిడి చాయవాడు ఉంగరాల జాత్తువాడు. వెన్నెల చూపుల





అమలిన శృంగారం

ఫోటో— ఎస్. అహ్మద్ (భోపాల్)

వదిలేశాక, మరిచిపోయాక సరైన సమయంలో వెదుక్కుంటూ ఆ ఉద్యోగం వచ్చింది. టైపిస్టు కమ్ క్లార్కు పోస్టింగు హైదరాబాదులో. ఇమిడియట్‌గా జాయిన్ అవ్వాలని రాసిఉంది అందులో. తను వెళ్ళడానికి డబ్బు కావాలి. తన వేలికున్న రెండు ఉంగరాలు మంగమ్మ చేత అమ్మించుకొచ్చింది.

రాధమ్మకు ఉద్యోగం వచ్చిందంటే ఎంత ఆనంద పడిపోయాడో, వెళ్ళిపోతుంటే అంత దిగాలు పడిపోయాడు రాజయ్య. రాజయ్యను విడిచి వెళ్ళిపోవడమంటే ఆత్మీయుల్ని విడిచి వెళ్ళిపోతున్నట్టు బాధ పడింది రాధమ్మ. వాళ్ళ దగ్గర సెలవు పుచ్చుకుని పెట్టె పట్టుకొని బయలుదేరినప్పుడు ముగ్గురి కళ్ళలోను నీళ్ళున్నాయి.

## 8

నడుచుకు పోతూంది రాధమ్మ. నడుచుకు పోతున్న రాధమ్మ బతుకు బాటలో కొత్త మలుపు. అది ముళ్ళ బాటే కావచ్చు. మల్లెల బాటే కావచ్చు. నడుచుకు పోతూంది రాధమ్మ. నడుస్తుంటే తనకు తన పూర్వపు బంగళా కనిపించింది. తనకు తెలియకుండానే రాధమ్మ కాళ్ళు అక్కడకు నడిచాయి. బంగళా వైపు ఒక నిమిషం అలా చూస్తూ ఉండిపోయింది. తను సాయంత్రాలు కూర్చొనే పిట్ట గోడ బిక్కు బిక్కుమంటూ కనిపించింది. ఆ బంగళా అడివిలో ఇల్లులా భోరున ఏడుస్తున్నట్టనిపించింది. వెనుతిరిగి ఇసక తిన్నెపై కూర్చొని తన కోసం దేవుడు గీశాడనుకున్న ప్రకృతి చిత్రాన్ని తన్మయంతో తిలకించింది. సముద్రుడు తన కోసం ప్రత్యేకంగా మలయపవన వీచికలు వీస్తున్నట్టుగా మనసు ఎంతో శాంతి పొందింది. దేవుడి చిత్రాన్ని అలా చూస్తుంటే రవి గుర్తుకు వచ్చాడు. గుర్తుకు రాగానే అసహ్యంతో సుళ్ళు తిరిగి పోయింది. వాడి ఉంగరాల జుట్టు పాముల బుట్టలాగ, వాడి కళ్ళు దయ్యపు కళ్ళు లాగ, నవ్వు విషపు నవ్వు లాగ అనిపించింది. ఉద్యోగం కోసం వచ్చి రాయుడి ఉచ్చులో వలలో చేపలా చిక్కుకు పోతే, కన్ను మిన్ను కానకుండా, వాస్తవాన్ని, మంచి చెడ్డల్ని గ్రహించకుండా కలలో ప్రియుడని, దివ్యుడని, గాడిద గుడ్డని, కంకరపీచని వాడి దిక్కుమాలిన బాహ్య సౌందర్యానికి బానిసై మోస పోయాను గదా అని చింతించింది. రవి గురించి రాయుడు చెప్పిన మాటలు అబద్ధమేమో అని తను ఆసుపత్రిలో ఉన్నప్పుడు మంగమ్మను కాలేజీ హాస్టలో కెళ్ళి వాకబు చేయిస్తే ఆ పేరు గల వ్యక్తే అక్కడ లేనట్టు తేలింది. ఎంత మోసపోయింది తను. రాయుడు రాక్షసుడైతే రవి ఒక మేడిపండు. తనను మోసగించనిది ఈ ప్రకృతి చిత్ర మొక్కటే. ఈ సుందర ప్రదేశం నుంచి, దేవుడు గీసిన చిత్రం నుంచి దూరంగా, ఎంతో దూరంగా వెళ్ళిపోతున్నందుకు ఎంతో దుఃఖం వచ్చింది రాధమ్మకు. రైలుకి టైమవుతూందని గుర్తుకొచ్చి ఆ స్థలం నుంచి బలాత్కారంగా లేచి బయలుదేరబోతుంటే వెనక నుంచి వెర్రి కేకలు. వెనుతిరిగి చూసింది. ఎవరూ? రాజయ్య.

రాధమ్మ ఆగింది. రాజయ్య దగ్గరకు వచ్చాడు.

"ఏం, రాజయ్యా." ఆప్యాయంగా అడిగింది.

రాజయ్య మూగమాట కాని, చేతి సైగ కాని చేయలేదు. అతని చేతిలో వస్తువుంది. సిగ్గు పడుతూ అది రాధమ్మ చేతి కిచ్చాడు.

అది చిత్రం. ఎవరి చిత్రమో కాదు; రాధమ్మది. ఫోటో తీసినట్టు ఎంతో చక్కగా ఉంది ఆ చిత్రం.

ఆ చిత్రాన్ని చూడగానే రాధమ్మ విశాల నేత్రాలు సజల నయనాలయ్యాయి. ఇంతకు ముందు తనకు చూపించిన చిత్రాలతో బాటు అప్పుడే ఎందుకు చూపించలేదో అర్థమయింది. తనను ఎంత నిష్కల్మషంగా ఆరాధిస్తున్నదీ అర్థమయింది. చిత్రాన్ని హృదిలో పదిలంగా దాచినట్టు పెట్టెలో భద్రంగా పెట్టింది.

'రాజయ్యా' వెన్నెల్లా చల్లగా పిలిచింది. రాజయ్య సిగ్గుతో తల దించేసి చేతి వేళ్ళు గిల్లుకుంటున్నాడు.

రాధమ్మ కాళ్ళు అసంకల్పితంగానే రాజయ్య దగ్గరకు చేరాయి. ఇంకా దగ్గరకు చేరాయి. చేరి ఆగాయి.

రాజయ్య తలఎత్తి రాధమ్మ కళ్ళలోకి ఒంటి కన్నుతో చూశాడు. రాధమ్మ అతని ముఖాన్ని నిండుగా చేతుల్లోకి తీసుకుని తొలి పెదాలను ముద్దాడింది. ఆ ముద్దులో కామవికారం గాని, నటన గాని, అసహజతగాని లేవు. అది అతి సహజమైన, ఎంతో నిర్మలమైన ముద్దు.

తన జన్మ తరించినట్టు పరమానంద భరితమైన రాజయ్య ముఖంలో తేజస్సు చూసి మరోసారి ముద్దాడింది. ముద్దు పెట్టి, పెట్టి పట్టుకుని, కన్నీళ్ళు చిమ్ముతుండగా చరచరా నడుచుకుని పోయింది రాధమ్మ.

రాధమ్మ కనుమరుగయ్యేదాక అలా చూస్తూ కన్నీళ్ళతో ఉండిపోయాడు రాజయ్య. ★